నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
02.
nipuna
Every Wednesday Free Supplement
5 ఫిబ్రవరి 2025
పేజీలు 8

**ధరలు తగ్గేవి**
- క్యాన్సర్, ఇతర వ్యాధుల మందులు
- ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్ వస్తువులు
- ఇంపోర్టెడ్ కార్లు, బైకులు
- మొబైల్ ఫోన్లు, హెడ్ ఫోన్స్
- ఎల్‌సీడీ, ఎల్ఈడీ టీవీలు
- ఫ్రోజెన్ చేపలు, చేపల పేస్ట్, సముద్ర ఉత్పత్తులు
- లెదర్ ఉత్పత్తులు

**ధరలు పెరిగేవి**
- స్మార్ట్ మీటర్లు, సోలార్ సెల్స్
- ఫ్లాట్ ప్యానెల్ డిస్‌ప్లేలు (టీవీలు)
- ఉలెన్ దుస్తులు, ఇంపోర్టెడ్ చెప్పులు
- పీవీసీ ఉత్పత్తులు

**కేంద్ర బడ్జెట్ 2025-26**

# వికసిత్ భారత్.. 50 లక్షల కోట్ల బడ్జెట్

- దేశ చరిత్రలో తొలిసారి రూ. 50 లక్షల కోట్లు దాటిన బడ్జెట్ ఇది. ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ వికసిత్ భారత్ లక్ష్యంగా ఈ బడ్జెట్‌ను లోక్‌సభలో ప్రవేశ పెట్టారు.
- ఈ బడ్జెట్‌లో గరీబ్, యూత్, అన్నదాత, నారీ అనే అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు.

**బడ్జెట్ సమగ్ర స్వరూపం (రూ. కోట్లలో)**

| | |
|---|---|
| 1) రెవెన్యూ రాబడి- | 34,20,409 |
| 2) పన్నుల రాబడి- | 28,37,409 |
| 3) పన్నేతర రాబడి- | 5,83,000 |
| 4) మూలధన రాబడి- | 16,44,936 |
| 5) రుణాల తిరిగి వసూళ్లు- | 29,000 |
| 6) ఇతర మూలధన వసూళ్లు- | 47,000 |
| 7) అప్పులు, ఇతర వసూళ్లు- | 15,68,936 |
| 8) మొత్తం రాబడి- | 50,65,345 |
| 9) మొత్తం వ్యయం- | 50,65,345 |
| 10) రెవెన్యూ వ్యయం- | 39,44,255 |
| 11) వడ్డీ చెల్లింపులు- | 12,76,338 |
| 12) మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు- | 4,27,192 |
| 13) మూలధన ఖాతా- | 11,21,090 |
| 14) రెవెన్యూ లోటు- | 5,23,846 |
| 15) ప్రభావిత రెవెన్యూ లోటు- | 96,654 |
| 16) ద్రవ్య లోటు- | 15,68,936 |
| 17) ప్రాథమిక లోటు- | 2,92,598 |

| లోటు | శాతం |
|---|---|
| 1) రెవెన్యూ లోటు | 1.5 |
| 2) ద్రవ్య లోటు | 4.4 |
| 3) ప్రభావిత రెవెన్యూ లోటు | 0.3 |
| 4) ప్రాథమిక లోటు | 0.8 |

- రూ. 12 లక్షల వరకు ఆదాయ పన్ను లేదు. వార్షికాదాయం రూ. 12 లక్షలు మించితే ఆదాయ పన్ను శ్లాబులు ఇలా ఉన్నాయి.

| ఆదాయ శ్లాబు (రూ.) | పన్ను రేటు |
|---|---|
| 0-4 లక్షలు | 0 శాతం |
| 4-8 లక్షలు | 5 శాతం |
| 8-12 లక్షలు | 10 శాతం |
| 12-16 లక్షలు | 20 శాతం |
| 20-24 లక్షలు | 25 శాతం |
| 24 లక్షలు ఆపైన | 30 శాతం |

- ప్రతిపాదిత పన్ను రేట్ల ప్రకారం సాధారణ వార్షిక ఆదాయంలో రూ. 12 లక్షల వరకు (మూలధన లాభాలు మినహా) పన్ను రాయితీ (రిబేటు) అందుతుంది. దీనికి అదనంగా వేతన జీవులకు రూ. 75,000 వరకు ప్రామాణిక తగ్గింపు లభిస్తుంది. అంటే ప్రామాణిక తగ్గింపుతో కలిపి ఉద్యోగులకు రూ. 12,75,000 వరకు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

**T.D.Sలో ఉపశమనం**
- ప్రస్తుత నిబంధనల ప్రకారం బ్యాంకుల్లోని డిపాజిట్లపై సీనియర్ సిటిజన్లకు (60 ఏళ్ల పైబడిన వారికి) జమ అయ్యే వార్షిక వడ్డీ రూ. 50,000 దాటితే దీనిపై మూలం వద్ద పన్ను (టీడీఎస్) వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ మొత్తాన్ని రూ. 1,00,000కు పెంచుతూ బడ్జెట్ ప్రతిపాదించారు. 60 ఏళ్ల లోపు వ్యక్తులకు ఈ మొత్తాన్ని రూ. 40,000 నుంచి రూ. 50,000 వరకు పెంచారు.
- ప్రస్తుత నిబంధనల ప్రకారం రూ. 2,40,000 కంటే ఎక్కువ వార్షిక అద్దె చెల్లించాల్సిన వాణిజ్య ప్రాంగణాలకు 10 శాతం టీడీఎస్ (మూలం వద్ద పన్ను) వసూలు చేయాల్సి ఉండేది. ఇప్పుడు రూ. 6 లక్షలకు పెంచారు.
- విదేశీ చెల్లింపులు (లిబరలైజ్డ్ రెమిటెన్స్ స్కీం- ఎల్ఆర్ఎస్) ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 7 లక్షలు దాటితే టీడీఎస్ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ పరిమితి రూ. 10 లక్షలకు పెరిగింది. బ్యాంకుల నుంచి విద్యా రుణం తీసుకుని ఆ మొత్తాన్ని విద్యార్థి ఫీజు కోసం విదేశాలకు పంపితే ఇకపై ఎలాంటి మూలం వద్ద పన్ను ఉండదు.

**అన్నదాతకు అభయం**
- అన్నదాతలపై మంత్రి వరాల జల్లు కురిపించారు. అన్నదాత కోసం 6 కొత్త పథకాలు ప్రకటించారు. అవి..

1) కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితి రూ. 3 లక్షలు ఉండగా దాన్ని రూ. 5 లక్షలు పెంచారు.
2) ప్రధాన మంత్రి ధనధాన్య కృషి యోజన ద్వారా వ్యవసాయ ఉత్పాదకత తక్కువగా ఉన్న 100 జిల్లాల్లో అమలు. ఈ పథకం ద్వారా 1.7 కోట్ల మంది రైతులకు లబ్ధి చేకూరుతుంది.
3) చీడ పురుగులను తట్టుకుంటూ అధిక దిగుబడి ఇచ్చే విత్తనాల అభివృద్ధి.
4) పప్పుధాన్యాల దిగుబడి పెంపునకు రూ. 1000 కోట్లతో ప్రణాళిక.
5) బీహార్‌లో మఖానా బోర్డు ఏర్పాటు.
6) పత్తి దిగుబడి పెంచేందుకు 5 సంవత్సరాల ప్రణాళిక.

గ్రూప్స్ ప్రత్యేకం ఎకానమీ

**ఎంఎస్ఎంఈ**
- ఎంఎస్ఎంఈలకు మద్దతు, మేక్ ఇన్ ఇండియా ద్వారా ఈ పరిశ్రమలను అభివృద్ధిపరచడం.

**మైక్రో ఎంటర్‌ప్రైజెస్ కోసం క్రెడిట్ కార్డులు**
- ఉద్యం పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకున్న సూక్ష్మ సంస్థలకు రూ. 5 లక్షల పరిమితి కలిగిన క్రెడిట్ కార్డులు. మొదటి ఏడాది 10 లక్షల కార్డులు జారీ చేస్తామన్నారు.

**మొదటిసారి ఔత్సాహిక పారిశ్రామికవేత్తల కోసం పథకం**
- మహిళలు, షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలతో సహా 5 లక్షల మంది మొదటిసారి పారిశ్రామికవేత్తలకు రాబోయే 5 సంవత్సరాల్లో రూ.2 కోట్ల వరకు టర్మ్ రుణాలను అందిస్తారు.

**ఎంఎస్ఎంఈ నూతన నిర్వచనం- 2025**
**రకం- ఉత్పత్తి, సేవారంగ పరిశ్రమలు**

1) మైక్రో (సూక్ష్మ)- యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి రూ. 2.5 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 10 కోట్లు మించరాదు.
2) స్మాల్ (చిన్నతరహా)- యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి రూ. 25 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 100 కోట్లు మించరాదు.
3) మీడియం (మధ్యతరహా)- యంత్ర పరికరాలపై మొత్తం పెట్టుబడి రూ. 50 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 500 కోట్లు మించరాదు.

**గతంలో ఎంఎస్ఎంఈ- 2020 నిర్వచనం**

1) మైక్రో- యంత్రాలపై పెట్టుబడి రూ. కోటి, వార్షిక అమ్మకాలు రూ. 5 కోట్లు
2) స్మాల్- యంత్రాలపై పెట్టుబడి రూ. 10 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 50 కోట్లు
3) మీడియం- యంత్రాలపై పెట్టుబడి రూ. 50 కోట్లు, వార్షిక అమ్మకాలు రూ. 250 కోట్లు

**బీమా రంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతి**
- ప్రస్తుతం బీమా రంగంలో 74 శాతం వరకు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఉంది. ఈ బడ్జెట్‌లో 100 శాతం వరకు అనుమతి ఇచ్చారు.




**మహిళ, శిశు అభివృద్ధికి రూ. 26,889 కోట్లు**
- మహిళ, శిశు అభివృద్ధి శాఖలకు నిధుల కేటాయింపులు స్వల్పంగా పెరిగాయి. 2025-26 బడ్జెట్‌లో రూ. 26,889 కోట్లు కేటాయించింది. 2024-25లో సవరించిన అంచనా రూ. 23, 182 కోట్లు కాగా ఈ బడ్జెట్‌లో రూ. 3706 కోట్లు పెంచారు.
- మొత్తం కేటాయింపుల్లో రూ. 21,960 కోట్లు సాక్షం అంగన్‌వాడీ, పోషణ్ 2.0 కార్యక్రమాలకు ఖర్చు చేస్తున్నారు.

**మిషన్ శక్తి**
- మహిళా సాధికారతే ధ్యేయంగా 'మిషన్ శక్తి' అమలుకు రూ. 3150 కోట్లు కేటాయించారు.
- బేటీ బచావో బేటీ పఢావో, వన్ స్టాప్ సెంటర్లు, నారీ అదాలత్‌లు, ఉమెన్ హెల్ప్ లైన్, మహిళా పోలీసు వలంటీర్లకు రూ. 629 కోట్లు వెచ్చిస్తారు.
- స్వధార్ గృహాలు, ప్రధాని మాతృ వందన్ యోజన, వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లు, నేషనల్ క్రష్ స్కీంకు రూ. 2521 కోట్లు కేటాయించారు.
- నిర్భయ నిధికి రూ. 30 కోట్లు, జాతీయ మహిళా మిషన్‌కు రూ. 23 కోట్లు, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు రూ. 25 కోట్లు కేటాయించారు.

**వైద్య రంగం**
- వైద్య రంగానికి రూ. 99,858 కోట్లు కేటాయించారు. 2024-25లో రూ. 89,974 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే ప్రస్తుత బడ్జెట్ దాదాపు 11 శాతం కేటాయింపులు పెరిగాయి.

**నిధుల కేటాయింపు**
- ఆయుష్ మంత్రిత్వ శాఖ- రూ. 3992 కోట్లు
- జాతీయ వైద్య మిషన్- రూ. 37,226 కోట్లు
- ఆయుష్మాన్ భారత్- రూ. 9406 కోట్లు
- జాతీయ టెలీ మానసిక వైద్య కార్యక్రమం- రూ. 79.60 కోట్లు
- జాతీయ డిజిటల్ హెల్త్ మిషన్- రూ. 340.11 కోట్లు
- ఢిల్లీ ఎయిమ్స్- రూ. 5200 కోట్లు
- ఐసీఎంఆర్- రూ. 3125 కోట్లు
- వైద్య రంగానికి నిధులను పెంచడమే కాకుండా వైద్యవిద్య అభ్యసించాలనుకునే విద్యార్థులకు కేంద్రం శుభవార్త చెప్పింది. వైద్య కాలేజీల్లో 5 సంవత్సరాల్లో 75 వేల సీట్లు పెంచే లక్ష్యంలో భాగంగా 2025-26లో 10 వేల సీట్లు పెంచనున్నారు.

**గ్రామీణాభివృద్ధి**
- ఈ బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి రూ. 2,66,817 కోట్లు కేటాయించారు. ఈ కేటాయింపు గత బడ్జెట్ కంటే 5.75 శాతం అధికంగా ఉంది.

**పీయూఆర్‌ఏ (పురా) ప్రగతికి జోష్**
- పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనపై కేంద్రం మరింత దృష్టి పెట్టనుంది. ఇందుకు రూ. లక్ష కోట్లతో పట్టణ సవాల్ నిధి (అర్బన్ చాలెంజ్ ఫండ్)ని ఏర్పాటు చేయనుంది. నగరాలను అభివృద్ధి హబ్‌గా తీర్చిదిద్దడం, వాటిని సృజనాత్మక రీతిలో తిరిగి అభివృద్ధి చేయడం, నీరు-పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించడం కోసం ఈ నిధులను ఉపయోగిస్తారు.

**రైల్వే**
- రైల్వే రంగానికి రూ. 2.65 లక్షల కోట్లు కేటాయించారు. దీనిలో రూ. 2.52 లక్షల కోట్లు సాధారణ ఆదాయాలు, రూ. 200 కోట్లు నిర్భయ ఫండ్, అంతర్గత వనరుల ద్వారా రూ. 3 వేల కోట్లు, బడ్జెటేతర వనరుల నుంచి రూ. 10 వేల కోట్లు ఉంటాయి.

**రక్షణ రంగం**
- రక్షణ రంగానికి రూ. 6,81,210 కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌తో పోలిస్తే (రూ. 6,22 లక్షల కోట్లు) 6.2 శాతం ఎక్కువ ఉంది. దేశ జీడీపీ (స్థూల దేశీయోత్పత్తి)లో రక్షణ కేటాయింపులు 1.91 శాతం ఉంటాయి.

**పెరిగిన అప్పు**
- దేశంలో అప్పుల భారం 2026, మార్చి 31 నాటికి రూ. 196,78,772.62 కోట్లకు చేరుతుందని అంచనా వేసింది. దీనిలో రూ. 190,14,852 కోట్లు దేశీయ, రూ. 6,63,920 కోట్లు విదేశీ రుణం ఉంది.
- 2025, మార్చి 31 నాటికి ఇది రూ. 181,74,284.36 కోట్లు కానుంది.
- 2015, మార్చి 31 నాటికి దేశ రుణం రూ. 62,22,357.55 కోట్లు ఉంది.
- పదేళ్లలో అప్పుల భారం 192 శాతం పెరిగింది.
- ఈ ఏడాది ఆర్థిక లోటు 4.8 శాతానికి తగ్గిందని, 2025-26లో దాన్ని 4.4 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి తెలిపారు.

**దేశ రుణ స్వరూపం (రూ. కోట్లలో)**

| రుణం తరహా | 2015 మార్చి | 2025 మార్చి |
|---|---|---|
| అంతర్గత రుణం, ఇతర అప్పులు | 60,33,894.47 | 1,75,55,988.60 |
| విదేశీ రుణం | 1,88,463.05 | 6,18,295.76 |
| మొత్తం | 62,22,357.55 | 181,74,284.36 |

**కేంద్ర పథకాలకు కేటాయింపులు**
- గరీబ్ కల్యాణ్ యోజన- రూ. 2,03,000 కోట్లు
- జాతీయ రహదారులు- రూ. 1,70,266 కోట్లు
- రహదారి మంత్రిత్వ శాఖ రోడ్లు- రూ. 1,16,292 కోట్లు
- యూరియా రాయితీ- రూ. 1,08,900 కోట్లు
- గ్రామీణ ఉపాధి హామీ- రూ. 88,000 కోట్లు
- జల్‌జీవన్ మిషన్ (గ్రామీణ తాగునీటి)- రూ. 67,000 కోట్లు
- పీఎం కిసాన్ యోజన- రూ. 63,500 కోట్లు
- ప్రధాని ఆవాస్ యోజన (గ్రామీణ)- రూ. 54,832 కోట్లు
- పోషకాహార సబ్సిడీ- రూ. 49,000 కోట్లు
- విమానాలు, ఏరో ఇంజిన్లు- రూ. 48,614 కోట్లు
- సమగ్ర శిక్షా యోజన- రూ. 41,250 కోట్లు
- మెట్రో ప్రాజెక్టులు- రూ. 31,239 కోట్లు
- టెలికం మౌలిక సదుపాయాలు- రూ. 28,400 కోట్లు
- యుద్ధ నౌకలు- రూ. 24,391 కోట్లు
- అంగన్వాడీలు- రూ. 21,960 కోట్లు
- సైన్స్ అండ్ టెక్నాలజీలో పరిశోధనలు- రూ. 20,000 కోట్లు
- ప్రధాని ఆవాస్ యోజన (అర్బన్)- రూ. 19,794 కోట్లు
- పీఎం గ్రామ సడక్ యోజన- రూ. 19,000 కోట్లు
- జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్- రూ. 19,000 కోట్లు
- రక్షణ పరిశోధనలు- రూ. 14,924 కోట్లు
- పోషణ్ శక్తి- రూ. 12,500 కోట్లు
- పంటల బీమా- రూ. 12,242 కోట్లు
- రక్షణ నిర్మాణాలు- రూ. 11,452 కోట్లు
- అంతరిక్ష సాంకేతికత- రూ. 10,230 కోట్లు
- అర్బన్ చాలెంజ్ ఫండ్ (ప్రాథమిక కేటాయింపు)- రూ. 10,000 కోట్లు
- పేదల ఎల్‌పీజీ కనెక్షన్లు- రూ. 9100 కోట్లు
- కృషి వికాస్ యోజన- రూ. 8500 కోట్లు
- పీఎం కృషి సించాయి యోజన- రూ. 8260 కోట్లు
- పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా- రూ. 7500 కోట్లు
- స్వచ్ఛ భారత్ మిషన్ (గ్రామీణ)- రూ. 7192 కోట్లు
- ఏకలవ్య మోడల్ స్కూల్స్- రూ. 7089 కోట్లు
- ఆరోగ్య రంగ మౌలిక సదుపాయాలు రూ. 7000 కోట్లు
- పీఎం అన్నదాత ఆదాయ సంరక్షణ యోజన- రూ. 6941 కోట్లు
- పోలవరం ప్రాజెక్ట్- రూ. 5936 కోట్లు
- పీఎం విశ్వకర్మ- రూ. 5100 కోట్లు
- స్వచ్ఛ భారత్ మిషన్ (అర్బన్)- రూ. 5000 కోట్లు
- పోలీస్ మౌలిక వసతులు- రూ. 4379 కోట్లు
- పోలీస్ ఆధునీకరణ- రూ. 4069 కోట్లు
- ఈ-డ్రైవ్- రూ. 4000 కోట్లు
- ఎంపీ లాడ్స్- రూ. 3952 కోట్లు
- ఎయిడ్స్ నియంత్రణ- రూ. 3440 కోట్లు
- కుసుం- రూ. 2600 కోట్లు
- వాటర్ షెడ్ అభివృద్ధి- రూ. 2505 కోట్లు
- నూతన పారిశ్రామిక పార్కులు- రూ. 2500 కోట్లు
- సదుల అనుసంధానం- రూ. 2400 కోట్లు
- ఇండియా ఏఐ మిషన్- రూ. 2000 కోట్లు
- మిషన్ మౌసం- రూ. 1329 కోట్లు
- ఆయుష్ మిషన్- రూ. 1275 కోట్లు
- పాడిపరిశ్రమ అభివృద్ధి- రూ. 1000 కోట్లు
- పప్పుధాన్యాల మిషన్- రూ. 1000 కోట్లు
- ఖేలో ఇండియా- రూ. 1000 కోట్లు
- పత్తి టెక్నాలజీ మిషన్- రూ. 500 కోట్లు
- పండ్లు, కూరగాయల మిషన్- రూ. 500 కోట్లు
- హైబ్రిడ్ విత్తనాల మిషన్- రూ. 100 కోట్లు
- మఖానా బోర్డు- రూ. 100 కోట్లు

పన్నాల శ్రవణ్ కుమార్
ఎకనామిక్స్ ఫ్యాకల్టీ,
9866709280
హైదరాబాద్

